క్లుప్తంగా

9న కవి సమ్మేళనం

నాగర్‌కర్నూల్: క్రోధి నామ సంవత్సరం ఉగాది పండుగను పురస్కరించుకొని నెల పొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 9న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సింగిల్ విండో హాల్‌లో మంగళవారం ఉదయం 10 గంటలకు ఉగాది కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వనపట్ల సుబ్బయ్య, వహీద్ ఖాన్‌లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సామాజిక అంశంగా కవులు కవయిత్రులు హాజరు కావాలని కోరారు.

యువకుడి అదృశ్యం: కేసు నమోదు

అమ్రాబాద్: మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు అదృశ్యమైన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. గ్రామానికి చెందిన గంటల రవి బుధవారం భార్యతో గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఎంతకీ తిరిగి రాకపోవడంతో బంధువులు, స్నేహితులు ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ తెలువలేదు. ఈ మేరకు రవి తల్లి మారోని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

కొల్లాపూర్ రూరల్: ఇబ్రహీంపట్నం నాదర్‌గుల్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఉపాధ్యాయుడు మందలించడంతో 9వ తరగతి చదువుతున్న వివేక్ పాఠశాల గదిలోనే ఉరేసుకొని ఇటీవల మృతిచెందాడు. ఉపాధ్యాయుని వెంటనే సస్పెండ్ చేయాలని, విద్యార్థి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేసియా ప్రభుత్వం ఇవ్వాలని బీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి బంకల దాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల గురుకుల పాఠశాలలో విద్యార్థులు బలమరణాలకు గురవుతున్నారని ఈ మరణాలపై ప్రభుత్వం స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. బహుజన విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

సిమెంట్ బస్తాల పంపిణీ

వెల్దండ: మండలంలోని మర్రిగుంతతండాలో కుల దైవం దేశిరామ్‌దాదా ఆలయ నిర్మాణానికి శుక్రవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 50 బస్తాల సిమెంట్‌ను అందజేశారు. ట్రస్ట్ సహకారంతో దేవాలయానికి స్లాబ్ వేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దాతలు సహకరించాలని తండావాసులు కోరుతున్నారు. కార్యక్రమంలో విజేష్‌నాయక్, మంత్రియా బావోజి, శ్రీను, పాండు, చందు, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

ఆర్ఎస్పీని ఆశీర్వదించండి

కొల్లాపూర్: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను ఆశీర్వదించాలని తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షుడు దేవని కుమార్ మాదిగ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సాంఘిక సంక్షేమ గురుకులాలను అభివృద్ధి చేయడంలో ఆర్ఎస్పీ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆయనకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. సమావేశంలో వెంకటేష్, రాజు తదితరులున్నారు.

ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఎన్నిక

కొల్లాపూర్: ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీని శుక్రవారం ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తారాసింగ్ సమక్షంలో ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా తరుణ్, ప్రధాన కార్యదర్శిగా ఏ.శివకుమార్, ఉపాధ్యక్షుడిగా రామకృష్ణ, భానుప్రకాష్, నందకుమార్, సహాయ కార్యదర్శులుగా నితిన్, మంజునాథ్, సత్యనారాయణ, కమిటీ సభ్యులుగా కార్తీక్, గణపతి, భైరవ, చంటి, చరణ్, జస్వంత్, స్వరాజ్, చందు, శివకుమార్‌లు ఎన్నికయ్యారు.

రేపు పుస్తక పరిచయ సభ

నాగర్‌కర్నూల్: పూలే అంబేడ్కర్ అధ్యయన వేదిక, సమతా కల్చరల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల7న ఉదయం 10 గంటలకు స్థానిక డాక్టర్ బాబు జగ్జీవన్‌రాం భవన్‌లో దొండి లక్ష్మీనారాయణ రచించిన 'భారత రాజ్యాంగం -ఒక విశ్లేషణ' అనే పుస్తక పరిచయ సభ ఉంటుందని సొసైటీ సభ్యులు గుడిపల్లి నీరంజన్, విజయ్‌కాంత్, కాసీదాస్‌లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. భారత రాజ్యాంగంలోని అనేక విషయాలను సరళంగాను, స్థూలంగా పుస్తకంలో పొందుపర్చారని పేర్కొన్నారు. కవులు, కళాకారులు, ప్రజాస్వామికవాదులు, హక్కుల కార్యకర్తలు, సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కల్వకుర్తిరూరల్: మండలంలోని వెంకటాపూర్‌లో శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎల్లికట్ట మాజీ సర్పంచ్ రాకేశ్ శర్మ ప్రారంభించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో నివాళులర్పిస్తున్న జైభీం దీక్షా సభ్యులు



అచ్చంపేటలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



పెద్దకొత్తపల్లిలో ..

బాబు జగ్జీవన్‌రాం స్ఫూర్తి ప్రదాత



ఈగలపెంటలో..

నాగర్‌కర్నూల్: భారత మాజీ ఉప ప్రధాని, బడుగు బలహీల వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రాం జీవితం స్ఫూర్తిదాయకమని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బాబు జగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ఎదుట విగ్రహానికి ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని బాబూ జగ్జీవన్‌రాం విగ్రహానికి జైభీం దీక్షా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు వంకేశ్వరం నిరంజన్ పూలమాల వేసి నివాళులర్పించారు. సామాజిక, సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాట చేశారన్నారు. కార్యక్రమంలో సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దేవరపాగ బంగారయ్య, విష్ణుమూర్తి, రాంచందర్, కొత్తగంగాధర్, మాజీ ఎంపీటీసీ నాగులయ్య, నిరంజన్, వంకేశ్వరం శ్రీనివాసులు, మిద్దె భాస్కర్, వంకేశ్వరం వెంకటస్వామి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్: సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. జగ్జీవన్‌రాం చిత్రపటానికి బీజేపీ అధికార ప్రతినిధి దిలీపాచారి హాజరై నివాళులర్పించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి కార్యదర్శిసోమిశెట్టి శ్రీధర్, మండల అధ్యక్షుడు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, వెంకటశెట్టి, కార్యదర్శి యుగంధర్ రెడ్డితో పాటు ప్రభాకర్, పాండు, లింగారెడ్డి, పాపిరెడ్డి పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: బడుగుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రాం అని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద బాబు జగ్జీవన్‌రాం చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే అంబేడ్కర్ చౌరస్తాలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో జయంతిని నిర్వహించారు. వచ్చే ఏడాది అచ్చంపేటలో మహనీయుడి విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: తహసీల్దార్ కార్యాలయం బాబూ జగ్జీవన్‌రాం చిత్రపటానికి తహసీల్దార్ యూసూఫ్ అలీ పూలమాల వేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ప్రసన్న, రాముడు, ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్: పట్టణంలోని జగ్జీవన్‌రాం విగ్రహానికి దళిత సంఘాల నాయకులతో పాటు, రాజకీయ పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం, ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంలోని బాబూ జగ్జీవన్‌రాం విగ్రహానికి యువకులు, నాయకులు పూలమాల వేసి నినాదాలు చేశారు. కార్యక్రమంలో రెడ్డపాకుల శివశంకర్, రాకేశ్, శ్రీకాంత్, శివ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

దోమలపెంట: ఈగలపెంటలోని టీఎస్ జెన్ శక్తి సదన్‌లో బాబూ జగ్జీవన్‌రాం చిత్రపటానికి ఎస్ఈ(అండ్ఎం)ఆదినారాయణ, ఎస్ఈ(సివిల్) రవీంద్ర కుమార్ పూలమాల వేసిన నివాళులర్పించారు. కులరహిత సమాజం కోసం బడుగు, బలహీన వర్గాల కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. డీఈ(టెక్నికల్) శ్రీధర్, ఈఈ రమేష్, కిరణ్‌కుమార్, రామకృష్ణ, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

తాడూరు: మండలంలోని అంతారంలో బాబూ జగ్జీవన్‌రామ్ 117వ జయంతిని నిర్వహించారు. అంబేడ్కర్ సంఘం గౌరవ అధ్యక్షుడు భరత్, మశన్న, లక్ష్మయ్య, బసవయ్య, సుల్తాన్, కృష్ణయ్య, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలోని రామన్‌గడ్డ కాలనీలో జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ ఉపసర్పంచ్ నిరంజన్ పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు ప్రవీణ్, రాము, లింగం, శేఖర్, శ్రీను, అనిల్, గణేష్, వెంకటయ్య, తదితరులు ఉన్నారు.



నాగర్‌కర్నూల్‌లో బాబూ జగ్జీవన్‌రాం విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి

ఊర్కొండ: మండలంలోని గుడిగానిపల్లిలో బాబూ జగ్జీవన్‌రాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ రజిత కృష్ణయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి రాజు మాదిగ, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రవి, ఈదయ్య, రాములు, జోగ్ శ్రీపతి, రాజు, కిట్టు, భరత్, నాని, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రాం జయంతి వేడుకల్లో సంఘం మండల శాఖ అధ్యక్షుడు పాండయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు చిన్నయ్య, జిల్లా కోశాధికారి బాలరాజులు హాజరయ్యారు. కార్యక్రమంలో రామేశ్వరయ్య, సత్యనారాయణగౌడ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మన్ననూర్: స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్‌రాం 117వ జయంతిని ఓం చౌరస్తాలో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు సంబు వెంకటరమణ, మండల కోఆప్షన్ సభ్యుడు ఎంఏ రహీం, హన్మంత్‌రెడ్డి, శివాజీ, వెంకటయ్య, లోక్యా, శ్యామ్‌సుందర్‌రెడ్డి, నారాయణరెడ్డి, కిషన్‌జీ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో బాబు జగ్జీవన్‌రాం చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. దళిత నాయకులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

అమ్రాబాద్: బాబూ జగ్జీవన్‌రాం జయంతిని ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొయ్యల వెంకటేష్, అలేటి బాల్‌సాయిలు, మల్లేష్, బాలరాజు, నిరంజన్, పార్వతి తదితరులు ఉన్నారు.



అమ్రాబాద్‌లో..



కొల్లాపూర్‌లో ..



తాడూరు మండలం అంతారంలో..



కల్వకుర్తిలో..



తెలకపల్లిలో..



వెల్దండలో బాబూ జగ్జీవన్‌రాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు, యువకులు

తుక్కుగూడ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలి

నాగర్‌కర్నూల్: హైదరాబాద్‌లోని తుక్కుగూడలో శనివారం సాయంత్రం నిర్వహించే సభకు అధికసంఖ్యలో తరలిరావాలని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సభకు నాగర్‌కర్నూల్ నుంచి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల కో-ఆర్డినేటర్ మక్సూద్, పార్లమెంట్ ఎన్నికల కన్వీనర్ బెక్కరి అనితారెడ్డి, హబీబ్, వెంకటయ్య పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ జన జాతర సభను విజయవంతం చేయాలని డీసీసీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పిలుపునిచ్చారు. అచ్చంపేటలో ఆయన నివాసంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. సభలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేస్తారన్నారు. సోనియా గాంధీ, ఖర్గే, రాహుల్ గాంధీ హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో పార్లమెంట్ ఎన్నికల అచ్చంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాముయాదవ్, తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చారకొండ: తుక్కుగూడలో శనివారం నిర్వహించే జనజాతర సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్‌రాం గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరవుతారని పేర్కొన్నారు.

మన్ననూర్: పార్లమెంట్ ఎన్నికల శంఖారావంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ శనివారం తుక్కుగూడలో నిర్వహించనున్న తెలంగాణ జన జాతర భారీ బహిరంగ సభకు తరలిరావాలని డీసీసీ ఉపాధ్యక్షుడు రేణయ్య, మండల అధ్యక్షుడు హరినారాయణ కోరారు.

యువకుడికి తీవ్ర గాయాలు

మన్ననూర్: శ్రీశైలం-హైదరాబాద్ ప్రధాన రహదారి నుంచి నడుచుకుంటూ వెళ్తూ యువకుడు కింద పడి తీవ్రగాయాలైన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం. కల్లు కాంపౌండులో రోజు వారి కూలి పనులు చేస్తున్న కాళీదాస్ అతిగా కల్లు తాగి రోడ్డుపై పడిపోయాడు. దీంతో తల వెనుక భాగంలో బలమైన గాయం అయ్యింది. తీవ్రంగా రక్త స్రావం అయ్యి మతిస్థిమితం కోల్పోయాడు. 108 అంబులెన్స్‌లో అచ్చంపేట ఆస్పత్రికి తరలించారు.

భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటాం

ఉప్పునుంతల: భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మల్లేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని రాయిచెడ్‌లో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా సైదయ్యను, అధ్యక్షులుగా ఇంజమూరి అంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడిగా వెంకటయ్య, ఎన్నికయ్యారు.

ఉపాధి పనిదినాలు పెంచాలి



మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

తెలకపల్లి: ఉపాధి కూలీలకు పనిదినాలు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి న ర్సింహా డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని కార్వంగలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీల దగ్గరకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కూలీలకు మెడికల్ కిట్, టెంట్, తాగునీరు కల్పించాలని కోరారు. ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనిచేస్తున్న ప్రతి కూలీకి 200 రోజుల కూలీ కల్పిస్తూ రోజుకు రూ.600 కూలీ చెల్లించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కూలీలతో ఎంపీడీఓ కార్యాలయం, ఉపాధి హామీ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం 15 మందితో కమిటీ ఏర్పాటు చేశారు.రైతు సంఘం రాష్ట్ర నాయకులు గోపస్ లక్ష్మణ్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నందిపేట భాస్కర్, ఆవుల కాశన్న, జుటిక శేఖర్, అలివేల, మొగులాలు, లక్ష్మయ్య, జ్యోతి, పరుశరాములు, పర్వతాలు, లక్ష్మయ్య, నిరంజన్ పాల్గొన్నారు.

రంజాన్ కానుకల పంపిణీ



వస్తు సామగ్రి అందజేస్తున్న జగదీశ్వరుడు



వెల్దండలో..

కొల్లాపూర్: పట్టణంలోని శ్రీవాణి విద్యానిలయంలో టీపీసీసీ నాయకులు రంగినేని జగదీశ్వరుడు శుక్రవారం ముస్లింలకు రంజాన్ కానుకలు అందజేశారు. పండుగకు అవసరమైన వస్తు, సామగ్రిని పంపిణీ చేశారు. మధుసూదన్‌రావు, నాయకులు మెయిదీనవాజ్, వెంకటస్వామి, జమీల్‌అహ్మద్‌ఖాన్ తదితరులున్నారు.

వెల్దండ: మండల కేంద్రంతో పాటు లింగారెడ్డిపల్లి గ్రామాల్లో ముస్లింలకు ఖర్జూర పండ్లను ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో వరప్రసాద్‌రెడ్డి, సాధిక్, రషీద్,నాయకులు తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో కర్రెమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట

నాగర్‌కర్నూల్‌రూరల్: మండలంలోని వనపట్లలో కర్రెమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు మూడు రోజులుగా విగ్రహానికి పూజలు చేసి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి హాజరై విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుగుణ మష్ణపురెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ప్రతినిధులు సుబ్బారెడ్డి, బుచ్చిరెడ్డి, వేదపండితులు ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ అమలు చేయాలి



కొల్లాపూర్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని వెంటనే అమలుచేయాలని సీపీఎం మండల కార్యదర్శి శివవర్మ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయం మండల సమావేశం నిర్వహించారు. రుణాలు చెల్లించాలని బ్యాంకర్లు రైతులను ఒత్తిడి చేయడం సరికాదన్నారు. ఎకరాకు రూ.15 వేల పంట సహాయం అందించాలన్నారు. సమావేశంలో నాయకులు సలీం, రాజు, రామకృష్ణ, శివశంకర్, సంజీవ్, సతీష్ తదితరులున్నారు.

విద్యార్థులకు సీవీ రామన్ అవార్డు

తెలకపల్లి: మండల కేంద్రంలోని శాంతినీకేతన్ విద్యాలయంలో 9వ తరగతి చదువుతున్న ప్రపున్య సీవీ రామన్ ఒలంపియాడ్‌ను అందుకున్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి నిర్వహించిన సీవీ రామన్ ఒలంపియాడ్ పోటీల్లో జిల్లా ప్రథమ ర్యాంకు సాధించింది. గురువారం రాత్రి హైదరాబాద్ పంజాగుట్టలో సత్యసాయి నిలయంలో ప్రముఖ పాటల రచయిత చంద్రబోస్ అవార్డు అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ సురేందర్‌రావు, డైరెక్టర్ బాలమణి, బచ్చన్న, హెచ్ఎంలు విద్యార్థినిని అభినందించారు.

తెలకపల్లి: మండలంలోని ఎస్ఆర్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న ఏ శ్రీనిత్య, 6వ తరగతి చదువుతున్న ఎస్ మహేశ్వరి, విద్యార్థినులకు సుచిరిండియా సీవీ రామన్ యంగ్ జీనియస్ అవార్డులు అందుకున్నారని కరస్పాండెంట్ రాజు తెలిపారు. సీవీ రామన్ యంగ్ జీనియస్ అవార్డులకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి గురువారం రాత్రి హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సినీగీత రచయిత చంద్రబోస్, ఫార్మర్ సైంటిఫిక్ అడ్వైజర్ రక్ష మంత్రి, డీఆర్‌డీఓ చైర్మన్ డా సతీష్‌రెడ్డి, సుచిరిండియా గ్రూప్ సీఈఓ డా కిరణ్‌లు అవార్డులు అందజేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను పాఠశాల కరస్పాండెంట్ రాజు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

అంగన్‌వాడీ టీచర్ల తొలగింపు సరికాదు



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

కొల్లాపూర్: మండలంలోని చింతలపల్లి అంగన్‌వాడీ టీచర్లు భారతి, సుగుణలను రాజకీయ నాయకుల ఒత్తిడితో తొలగించడం సరికాదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్, సహాయ కార్యదర్శి దశరథం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని సీఐటీయూ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను హమాలీలతో కలిసి వారు విడుదల చేశారు. కొల్లాపూర్ ఐసీడీఎస్ సీడీపీఓ వైఖరి కారణంగా ప్రాజెక్టు పరిధిలోని అనేకమంది అంగన్‌వాడీ టీచర్లు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ టీచర్లను విధుల్లోకి తీసుకోకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సత్యం, లక్ష్మణ్, పకీరా, శీను, బాలస్వామి తదితరులున్నారు.

కన్యకాపరమేశ్వరీ ఆలయంలో గో పూజ



గోపూజ చేస్తున్న మహిళలు, భక్తులు

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో శుక్రవారం గోపూజ, వాసవీ మాత పారాయణం, సామూహిక కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవాస్థానం చైర్మన్ రమేశ్‌బాబు ఆధ్వర్యంలో గోపూజలు చేశారు. అనంతరం జూలూరు స్వరూపారాణి నేతృత్వంలో వాసవీ మాత పారాయణం, సామూహిక కుంకుమార్చన వైభవంగా కొనసాగింది. కల్వకుర్తిలో ఇప్పటి వరకు 93 దేవాలయాల్లో పారాయణం పూర్తి చేశామని త్వరలోనే 102 ఆలయాలలో పారాయణం పూర్తి చేస్తామని స్వరూపారాణి పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీధర్, విజయ్‌కుమార్, ప్రకాశ్, సంపత్‌కుమార్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



చెదురుపల్లిలో బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

వెల్దండ: మండలంలోని చెదురుపల్లి గ్రామానికి చెందిన పాల వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం సింగిల్‌విండో డైరెక్టర్ సంజీవ్‌కుమార్‌యాదవ్ బాధిత కుటుంబానికి రూ.3వేలు, 50 కేజీల బియ్యంను అందజేశారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పర్వతాలు యాదవ్ రూ.5వేలు, వినోద్‌రెడ్డి రూ.1000, గోవర్ధన్‌రెడ్డి రూ.1000, పి. వెంకటయ్య రూ.1000, వెంకటేష్ 50 కేజీల బియ్యం, పర్వతాలు రూ.50 కేజీల బియ్యం అందజేశారు. నాయకులు కృష్ణయ్య, రామకోటియాదవ్, శివ, నరసింహ్మా, నారయ్య, రాములు, రామకృష్ణ, బచ్చయ్య, శ్రీరాములు, శ్యామలయ్య తదితరులు ఉన్నారు.

తెలకపల్లి: మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన ఎండీ మైనుద్దీన్ అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందాడు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ మైనారిటీ నాయకులు ఎండీ బిక్కు సాహెబ్ రూ.5వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. బిక్కు సాహెబ్, కురుమూర్తి, ఆంజనేయులు, మల్లయ్య, రాజారెడ్డి, నాగరాజు, రవికుమార్, రాయిపాకుల ఆంజనేయులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

తెలకపల్లి: మండలంలోని చిన్నముద్దునూరులో నాగర్‌కర్నూల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ విద్యార్థులు వారం రోజుల నుంచి నిర్వహిస్తున్న శిబిరం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా పలు సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపక బృందంతో పాటు ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డిలు ఎన్ఎస్ఎస్ వలంటీర్లు చేసిన సేవలను అభినందించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు క్రమశిక్షణతో ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులతో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.